
# మనసులోని రాస్కెల్




## చంప

**కలవారి కూతురు కలికి కమలిని ఆ మధ్యాహ్నం రూంలోకి దూసుకొచ్చి అదే స్పీడులో గది మూల చెప్పలు పడేట్టు కాళ్ళు ఝాడించి దభేల్‌మని మంచం మీద వాలిపోయింది.**

"ఏమయిందే ఏమయిందే?" మంచం చుట్టూ మూగిన ఫ్రెండ్స్ అరిచారు ఆత్రంగా.

"వెంటనే బయలుదేరి రమ్మని డాడీ ఫోన్ చేశారే"

"అంత అర్జెంట్‌గా రమ్మన్నారంటే పెళ్ళి చూపులు కాబోలు" లా పాయింట్ లాగింది లావణ్య. "ఒసేవ్, నన్నూ తీసుకుపోవే. సినిమాల్లోనేగాని నిజం పెళ్ళిచూపులు నేనెప్పుడూ చూడలేదు" చిన్న పిల్లలాగ మారాం చేసింది మారెమ్మ.

"దాన్ని తీసుకెళితే డేంజర్. పెళ్ళికొడుకునే లాక్కుపోతుంది అది, జాగ్రత్త" అందరూ కిలకిలా నవ్వుకున్నారు.

హైదరాబాద్ నుంచి తునికి వెళ్ళాలంటే రైలు ప్రయాణమే హాయి. కాని స్వంత కారు జమ్మని డ్రైవ్ చేసుకుంటూ వెళ్ళడం కమలినికిష్టం. ఆమె బట్టలు సూట్‌కేసులో సర్దుకుంటూండగా "ఈ రోజు కోస్తా ఆంధ్రలో పెనుగాలులు, భారీ వర్షం అని టీవీలో చెప్పారే. కారు వద్దు, ట్రెయిన్‌లో వెళ్ళు" సలహా యిచ్చింది లావణ్య.

"టీవీలో చెప్పారా? అయితే జరగదులే" కారు స్టార్ట్ చేసింది కమలిని.

కారు విజయవాడ దాటగానే ఆకాశాన్ని హటాత్తుగా కారుమేఘాలు కమ్మేశాయి. ఉరుములు, మెరుపుల ఆర్భాటం. కారు మరికొంత దూరం పోగానే భోరున వర్షం. హెడ్‌లైట్ కాంతిలో కూడా దారి స్పష్టంగా కనిపించడం లేదు. ఉండుండి మెరుస్తున్న మెరుపుల కాంతిలో దూరంగా తలలు విరబోసుకుని కరాళనృత్యం చేస్తున్న భూతాల్లాగా కొబ్బరిచెట్లు ఊగిపోతున్నాయి.

నిడదవోలు దాటాక తునికి వెళ్ళాలంటే రాజమండ్రి మీదుగా ఒక మార్గం, రావులపాలెం, కాకినాడల మీదుగా మరో మార్గం. కానీ రాజమండ్రికి వెళ్ళే హైవే మీద పెద్ద మర్రిచెట్టు పడిపోగా ఆ రూట్‌లో వాహనాలు వెళ్ళడం లేదని తెలిసి రావులపాలెం వైపు కారు మళ్ళించింది కమలిని. వసిష్ట వంతెన దాటి జొన్నాడ వద్ద కాకినాడ రోడ్డు మీదకు మళ్ళగానే ఎందుకనో హటాత్తుగా కారు ఆగిపోయింది. ఎంత ప్రయత్నించినా అంగుళం కూడా కదలలేదు. ఆమె గుండె ఝల్లుమంది. చిన్నపాటి రిపేర్ కూడా తనకు చేతగాదు. ఈ పరిస్థితిలో రిపేర్ చేసేవాళ్ళు దొరకరు. ఎలా?

వర్షం కాస్త తగ్గుముఖం పట్టింది. తన దిక్కుమాలిన పరిస్థితికి పగలబడి నవ్వుతున్నట్లు ఆకాశంలో మెరుపులు. మెరుపు ఆగగానే గాఢాంధకారం. ఎందుకైనా మంచిదని హెడ్ లైట్‌లు వెలిగించి ఉంచింది.

సమస్య ఏమిటో తెలుసుకుందామన్న ధ్యాస లేకుండా ఆ దారిన కార్లు, లారీలు పోతూనే ఉన్నాయి. ఏం చేయాలో తోచక వెంటనే రమ్మని ఫోన్ చేసిన తండ్రిని, ట్రెయిన్‌లో కాక కారులో బయలుదేరిన తన మూర్ఖత్వాన్ని తిట్టుకుంటూ కూర్చుంది.

కారుకి అటు పక్క నున్న బస్ షెల్టర్‌లో తలదాచుకున్న ముగ్గురు యువకులు కారువైపే చూస్తున్నారు. కారు డోర్స్ మూయబడి అద్దాలు పైకెత్తబడి వున్నా మెరుపుల కాంతిలో కారులో వున్నది ఒంటరి ఆడపిల్ల అని గ్రహించారు. వర్షం తగ్గగానే వాళ్ళు కారు వద్దకు నడిచారు. కమలిని గుండె ఝల్లుమంది. మనసులో అలజడి. కారు మీద చేతులతో దబదబ బాదుతూ వాళ్ళేదో వాగుతుంటే ఆమె ఒణికిపోతోంది. అద్దాలు బద్దలుగొట్టి వాళ్ళు కారులోకి ప్రవేశిస్తారేమోనని ఆమె భయం.

అంతలో ఒక కారు సర్రున ముందుకు దూసుకుపోయి ఆగింది. అందులోంచి ఠీవిగా వున్న యువకుడు దిగి సింహావలోకనం లాగ చుట్టూ చూశాడు. పరిస్థితి అర్థం అయింది కాబోలు ఆగిపోయిన కారువైపు ధీరగంభీరంగా అడుగులేశాడు.

అప్పుడే పదునాల్గు భువనభాండాల్ని వెలుగులో నింపేట్టు మెరుపు మెరిసింది. నడిచి వస్తున్న ఆ యువకుడు మెరుపు వెలుగులో గ్రీకువీరుడు లాగ రాకుమారుడులాగ కనిపించాడు కమలినికి. ఆమె హృదయంలోనూ మెరుపు మెరిసినట్టయింది. అంతవరకు అల్లరి చేసిన పోకిరి యువకులు అతనిని చూస్తూనే వెనకంజ వేశారు.

అతడొచ్చి, కారు మీద ఒక చెయ్యేసి వంగి లోనికి చూస్తూ "ఎనీ ప్రోబ్లమ్?" మృదువుగా అడిగాడు. ఆమె కారులోని లైట్ ఆన్ చేసి డోర్

అద్దం కిందకు దించింది. ఆమెను చూస్తూనే అలాగే ఉండిపోయాడా యువకుడు.

అందంలో ఐశ్వర్యారాయ్‌ని వెనక్కి నెట్టేసి నవంబర్ వన్‌గా ఎంపికయిన ఏంజలినా జోలీలాగ ఉన్న ఆమెను చూస్తుంటే ఎన్నడూ లేనిది అతని హృదయం లయ తప్పింది. ఆమె పరిస్థితీ అంతే.

"ఎనీ ప్రోబ్లం?" మళ్ళీ అడిగాడతను. ఆమె చెప్పింది.

"రండి నా కారులో వెళదాం" ఆహ్వానించాడు.

కాస్త సంశయించినా గత్యంతరం లేక చటుక్కున సూట్‌కేసు అందుకొని కారు దిగింది. అంతే మళ్ళీ వర్షం ప్రారంభం. అతడు సూట్‌కేసు అందుకున్నాడు. ఆమె కారు లాక్ చేసింది. ఇద్దరూ పరుగున ముందు అతని కారులో కూర్చున్నాక ఎంతో ధైర్యంగా అనిపించింది కమలినికి. కారు బయలుదేరింది. పక్కనున్న అందాల బొమ్మతో కబుర్లు చెప్పకపోతే మగతనం ఏముంది. తన గురించి చెప్పుకున్నాడు.

తన పేరు విక్రమ్. తన తండ్రి ఉభయగోదావరి జిల్లాల్లోని నాలుగు కాలేజీలకు అధినేత. వాటిలో భీమవరం కాలేజీకి తను డైరెక్టర్ అండ్ లెక్చరర్. తునిలోని ప్రకాష్ విద్యాసంస్థలో రేపు, ఎల్లుండి జరిగే సెమినార్‌లో పాల్గొనడానికి వెళ్తున్నాడు. ఈ రాత్రి కాకినాడలో బసచేసి రేపు ఉదయమే తునికి వెళ్ళాలి. తన కోసం కాకినాడ ఐశ్వర్య హోటల్‌లో రూమ్ రిజర్వ్ అయివుంది.

కమలిని తన గురించి చెప్పుకుంది. తండ్రి తునిలో ప్రఖ్యాత వ్యాపారి. కోటీశ్వరుడు. తను హైదరాబాద్‌లోని తమ కంపెనీ గెస్ట్‌హౌస్‌లో నలుగురు ఫ్రెండ్స్‌తో ఉంటూ సెంట్రల్ యూనివర్సిటీలో పీజీ చేస్తోంది. తండ్రి అర్జెంట్‌గా రమ్మంటే తునికి వెళ్తోంది.


"పెళ్ళి చూపులకా?" ఉత్సాహంగా అడిగాడు విక్రమ్. నవ్వేసి ఊరుకుంది.

కబుర్లు చెప్పుకుంటుండగానే కాకినాడ వచ్చేసింది. ఆమెను ఆర్టీసీ కాంప్లెక్స్‌లో బస్సు ఎక్కించాలని అతని ఉద్దేశం. కానీ కాకినాడ అంతా పవర్ కట్ వల్ల గాఢాంధకారంలో ఉంది. నగర శివార్లలో రోడ్డుకడ్డంగా చెట్లు పడిపోవడంవల్ల తునివైపు బస్సులు వెళ్లడం లేదని కాంప్లెక్స్‌లో చెప్పారు. హతోస్మి.

హోటల్ ఐశ్వర్యకు కారు బయలుదేరింది. హోటల్‌లో విక్రమ్‌కయితే రూమ్ రిజర్వ్ అయివుంది. కమలినికి రూమ్ లేదు. రెండు నిముషాల ముందు ఖాళీగా వున్న ఒకే ఒక గదిలో మిస్టర్ రాజేశ్ దిగాడట.

సమీప హోటళ్ళకు ఫోన్ చేశాడు రిసెప్షనిస్ట్. కానీ ఎక్కడా గదులు ఖాళీగా లేవు. ఫోయర్‌లోనో, హాలులోనో, కారులోనో పడుకోవచ్చు కాని కరెంట్ లేని రాత్రి అందమైన యువతికి భద్రతా సమస్య ఎదురుకావచ్చు.

"మీ కభ్యంతరం లేకపోతే నా గది షేర్ చేసుకుందాం" అన్నాడు విక్రమ్. అనుమానంగా చూసింది కమలిని.



ఇటీవల ప్రకాశం జిల్లా, చీమకుర్తిలో జరిగిన శతాధికకవి సమ్మేళనం వేదికపై చలపాక ప్రకాష్ రచించిన 'చప్రలు' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రముఖ కవి, సంతనూతలపాడు శాసనసభ్యులు శ్రీ ధార సాంబయ్య. చిత్రంలో ప్రముఖ సినీ రచయిత శ్రీ ఎం.వి.ఎస్. హరనాధరావు, యువకవి శ్రీ పొన్నూరు వేంకట శ్రీనివాసులు, ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు శ్రీ బి. హనుమారెడ్డి, యువకవి చలపాక ప్రకాష్ తదితరులున్నారు

"మేడమ్! ఆయన మా రెగ్యులర్ కస్టమర్. మాకు బాగా తెలుసు. చాలా మంచివారు. సంకోచించక ఆ గది షేర్ చేసుకోండి" వత్తాసు పలికాడు రిసెప్షనిస్ట్.

రమ్మని కళ్ళతోనే అభ్యర్థించాడు విక్రమ్. ఆమెకింక తప్పలేదు.

లగేజీతో గదిలో అడుగుపెట్టగానే వాన వెలిసింది. కరెంటూ వచ్చింది. బాత్‌రూంలోకెళ్ళి గీజర్ ఆన్ చేసి వచ్చాడు విక్రమ్. ఆమె ఓ మంచం మీద, అతడు సోఫాలో. జరిగిందంతా సెల్‌ఫోన్‌లో తండ్రికి వివరించి కంగారు పడవద్దని చెప్పింది కమలిని.

హమ్ తుమ్ ఏక్ కమరే మే బంధ్ హో పాట హమ్ చేస్తూ –

"జీవితం అంటేనే అనుకోని సంఘటనల సమాహారం. విపత్కర పరిస్థితి ఎదురైనప్పుడు ఏడుస్తూ కూర్చోక పరిస్థితిని అనుకూలంగా మార్చుకోవాలి. బెంబేలు పడకుండా స్థిరచిత్తంతో పరిస్థితిని అంచనావేసి ఎదుర్కోవాలి. హఠాత్తుగా మన గది మీద పోలీసులు రెయిడ్ చేస్తే ఎలా ప్రతిస్పందిస్తారు?"

అతడు నవ్వుతూ అడిగినా ఆమె షాక్ అయింది. అతడు ఇంకా నవ్వుతూనే "నేనిప్పుడు మిమ్మల్ని ఏదైనా చేస్తే" కొంటెగా చూశాడు.

ఆమె గుండె ఝల్లుమంది. కళ్ళు పెద్దవి చేసి విభ్రాంతిగా అతనివైపు చూసింది. అతడు మఠం వేసుకొని సోఫాలో కూర్చుని ఉన్నాడు. ముఖంలో దరహాసం చెరగనేలేదు. అలా చూస్తుంటే అత దంతపని చేయడులే అనిపిస్తోందామెకు.

ఆమె అలా విభ్రాంతిగా చూస్తుంటే "ఓ నా ఏంజలినా! ఓ నా జోలీ" అని తియ్యగా మూల్గింది అతని హృదయం.

"మిమ్మల్ని మీరు రక్షించుకోడానికి చిన్న చిట్కా చెప్పనా? రాత్రంతా మేల్కొని ఉండి కబుర్లు.. అంత్యాక్షరి..."

"నాకు కబుర్లు రావు. అంత్యాక్షరి రాదు" బుంగమూతి పెట్టింది. చటుక్కున లేచి ఆ బుంగ మూతి మీద ముద్దుపెట్టుకోవాలన్నంత తమకం కలిగినా అణుచుకున్నాడు.

బాత్‌రూంలో వేడినీళ్ళు సిద్ధం. ఆ నీటిలో సెంట్ చుక్కలు వేసుకొని ఒకరి తర్వాత ఒకరు స్నానం చేసి నైట్ డ్రెస్ ధరించారు. టైమ్ పదకొండు అవుతోంది. లైటార్పి బెడ్ ల్యాంప్ వెలిగించాడు. మంచం మీద ఆమె, సోఫాలో అతడు కాసేపు కబుర్లు, మరి కాసేపు అంత్యాక్షరి. మసక మసక నీలపు వెలుగులో అతడు ప్రత్యేకంగా ఎంచుకొని పాడుతున్న ప్రేమగీతాలు తనను ఉద్దేశించి పాడుతున్నట్టే అనిపించి ఎంతో థ్రిల్‌గా వుందామెకు. రాదు రాదంటూనే ఆమె కూడా ప్రేమగీతాలే పాడింది.

పన్నెండు అవుతూండగా ఇద్దరూ నిద్రలోకి జారిపోయారు.

హఠాత్తుగా మేల్కొని ఎదుటి మంచం వైపు చూశాడు విక్రమ్.

మధురిమలు మేసి, మేసి ప్రేమసాగరంలో ఈది, ఈది అలసిపోయి ఒడ్డున నిద్రిస్తున్న జలకన్యలాగ మెరిసిపోతోంది ఆమె. జలకన్య కాదు, అమాయకంగా ఆదమరిచి నిర్భయంగా నిద్రపోతున్న లేడికూనలాగ ఉందామె. లేచి నిశ్శబ్దంగా మంచం వైపు నడిచాడు. మసక చీకటి. ఒంటరి నిస్సహాయ యువతి. చల్లని చక్కని వాతావరణం అతనికి ధైర్యాన్ని నూరిపోస్తున్నాయి.

"హాయ్ మై డియర్ ఏంజలినా" అనుకున్నాడు పరవశంగా.

## పుస్తకాలు

# ఇందిర కవితలు

సంకలనం :
**కె. రామలక్ష్మి**
పుటలు : 180
వెల : రూ.100/-
ప్రతులకు :
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజ్ఞానభవన్, బ్యాంక్ స్ట్రీట్, హైదరాబాద్ 500 001.




ప్రతి మనిషిలోనూ ఏదో ఒక భావం అంతర్లీనంగా వుంటుంది. ఆ భావం భాషగా మారి అక్షరరూపం దాల్చినప్పుడు, అలా అక్షర రూపంలో దాల్చిన ఆ భావాల్ని చదివి అవి మరో వ్యక్తికి మార్గదర్శకంగా మారినప్పుడు ఆ భావాల్ని వ్యక్తీకరించిన ఆ భావుకునికి అంతకు మించిన ఆనందం ఇంకేముంటుంది? అదే చేశారు ఇందిరగారు.

ఆమె భావాలు అక్షర రూపంలో - పోతన గారి భాగవతం ఎందరెందరో చదివారు. అందులో ఏ ఒక్కడు కూడా ఎన్ని జన్మలెత్తినా అలా రాయలేదు. అందుకని రాస్తే పోతనగారిలాగా రాయాలి. కాకపోతే ఘంటాల జోలికి కాగితాల జోలికి పోకండంటే ఎలా? (పు 11)

పూరేకులకెందుకిచ్చావా మెత్తదనం? నీ సాన్నిధ్య సుఖమెలాగ వుంటుందో మేము తెలుసుకోవాలనా? మమ్మల్ని తెలుసుకోమనా?

అక్కడ మల్లెలకు జాజులకు ముళ్ళతో పనిలేదు. విషపు కోరలుండవు.. (పు 27)

అందంగా లేదు ప్రతిబింబమని అద్దం పగులకొడితే, అంతకు అన్ని రెట్లుగా పగిలిన అద్దం ముక్కలు చూపుతాయి నీ వికృత రూపాన్ని, నిజ నైజాన్ని (పు 94)

... త్రికరణశుద్ధిగా సాధించానన్న తృప్తి కోసమే కదా తపనంతా... (పు 98)

మనకు కావలసినది కులనిర్మూలన సంఘాలు కావు, ప్రపంచానికి కావలసింది దురభిమాన నిర్మూలన సంఘాలు, దురహంకార నిర్మూలనా సంఘాలూను. (పు 101)

అలవైకుంఠపురంలో ఆపన్న ప్రసన్నుడు ఆ వృతిస్తూ అన్నాడు. వాళ్ళేదో గొడవపడుతూ మధ్య నన్నిరికిస్తారెందుకు? (పు 150)

ఇలా ప్రస్తావించే పారలే ఎన్నో ఎన్నెన్నో. వీటిల్లో ఆమె కవితావేశాన్ని చూడగలుగుతాం.

ఇందు ఆమెలో మెదిలిన ఆలోచనలు, అన్యాయ అక్రమాలపై ఆమె అవగాహనను, ఉన్నది వున్నట్లుగా సూటిగా చెప్పే తీరును చూడగలుగుతాం.

అవి కొన్ని కఠినంగానూ, కొన్ని హృద్యంగానూ మరికొన్ని ఛలోక్తులుగానూ ఉంటాయి.

రచయిత్రి గురించి సంకలనకర్త మాటల్ని బట్టి రచయిత్రి భౌతికంగా లేకపోయినా విలువైన ఆమె భావాలు (కవితలు) చిరస్థాయిగా నిలిచిపోతాయి.

రచయిత్రి అప్పుడప్పుడూ రాసిన భావాల్ని (కవితలను) ఒకచోట సమకూర్చి ఒక చక్కటి కవితా సంపుటిగా మనకందించిన సంకలన కర్త కె. రామలక్ష్మిగారు ఎంతైనా అభినందనీయులు.

**- గుడిమెట్ల చెన్నయ్య**

అమాయకత్వం ప్రసరిస్తున్న అందమైన ముఖం. కళ్ళని కప్పి ఉంచిన మనోహరమైన ఆల్చిప్పల్లాంటి కనురెప్పలు, కొనదేలిన సన్నని నాసిక. ముద్దు ముచ్చట ఎరుగని ఎర్రని కన్నె పెదవులు.. అతని చూపు అక్కడే ఆగిపోయింది.

బొటన వేలు, చూపుడు వేలు మధ్య ఆమె కింది పెదవిని నొక్కి పట్టి సున్నాలాగ చుట్టిన తన పెదవుల మధ్యకు అందుకున్నాడు తమకంగా. కలలే మేస్తున్నదో, మధువులు గ్రోలుతున్నదో ఆమె కళ్ళు తెరవలేదు. కానీ ఆమె శరీరంలో సన్నని ప్రకంపన. మెలకువ వచ్చినా ఆమె అభ్యంతరం చెప్పలేదని గ్రహించిన అతనికెక్కడ లేని ధైర్యం వచ్చేసింది.

ఫ్రిజ్ వద్దకెళ్ళి చల్లని నీళ్ళు తాగి షర్ట్ విప్పేసి మళ్ళీ మంచం వద్దకొచ్చాడు. ఆమె పాదాల చెంత మంచం మీద కూర్చున్నాడు. ఆమె నైటీ ముడుకుల వరకు తొలగి ఉంది. తామరతూళ్ళు లాగ మృదువైన కాళ్ళు, లేలేత తమలపాకుల్లాంటి నాజూకు పాదాలు చూస్తూ నిగ్రహించుకోలేక నెమ్మదిగా ఆమె పాదాన్ని పైకెత్తి కోర్కెల కొలిమిలాగ భగభగ లాడుతున్న తన ఛాతీకి అదుముకున్నాడు. మురిపాల సముద్రంలో మునకలేస్తున్నంత చల్లగా హాయిగా అయిందతని హృదయం.

హఠాత్తుగా ఆమె కళ్ళు తెరచి జరుగుతున్న దేమిటో చూసి చటుక్కున మళ్ళీ కళ్ళు మూసుకుంది. పారవశ్యాన్ని అణచుకుంటూ అనుకోకుండా నిద్రలో యాథాలాపంగా జరిగినట్టు ఆమె రెండో కాలు ఎత్తి అతని భుజం మీద పాదం మోపింది. ఒక్క జెర్క్‌తో అతడా మృదు పాదాన్ని రెండు చేతులతో అందుకొని ఆ స్త్రీచరణం మీద ముద్దులు కురిపించి తన బుగ్గలకు, కళ్ళకు, నుదుట ఆర్తిగా హత్తుకున్నాడు.

ఆమె ఒడలంతా పులకింత. మది నిండా అలరింత. అణువణువూ గిలిగింత.

ఈ హడావుడిలో ముడుకుల వరకూ వున్న ఆమె నైటీ కటి ప్రదేశానికి జారిపోయింది. అతని చేతులు మృదువుగా ఆ కాలుని నిమురుతూ నిమురుతూ ముడుకులని దాటి ముందు ముందుకు పోతూంటే చటుక్కున ఆమె లేచి కూర్చుని చేతులు చాపి అతనిని మీదకు లాక్కుంది.

❀ ❀ ❀

రెండో రోజు మధ్యాహ్నం ఒంటిగంటకే ప్రకాశ్ విద్యాసంస్థలో సెమినార్ ముగియగా భోజనం చేసి గెస్ట్‌హౌస్‌లో తనకు కేటాయించిన గదివైపు నడుస్తూ, కాస్త సంకోచంగా దిక్కులు చూస్తూ ఎదురుగా వస్తున్న ఆమెను చూసి విభ్రమంగా ఆగిపోయాడు. విక్రం జీవితంలో మళ్ళీ కలవడం అసంభవం అనుకున్న తన ఏంజలినా జోలీ.

"వాటే ప్లెజెంట్ సర్‌ప్రైజ్! రండి రండి" చెయ్యి పట్టుకొని ఆమెను తన రూమ్ వైపు లాక్కుపోయాడు. గదిలో అడుగు పెడుతూనే ఫ్యాన్ వేసి సోఫాలో కూర్చోమన్నట్లు సైగ చేసి "ఈ సాయంకాలం నాలుగు గంటలకి వెళ్ళిపోయే లోగా మిమ్మల్నొకసారి కలిస్తే బాగుండు అనిపించింది. మనసులోని కోరిక బైటపెట్టకుండానే కనిపెట్టేసిన దేవత లాగ ప్రత్యక్షమయ్యారు" అన్నాడు.

అతడు ఉత్సాహంగా మాట్లాడుతున్నా ఆమె ముఖంలో వెలుగు లేదు. హఠాత్తుగా మాటలు ఆపి "ఏమయింది జోలీ" ఆర్ద్రంగా అడిగాడు.

జోలీ ఎవరూ? అన్నట్లు చూసి తర్వాత చెప్పిందామె.

"మొన్న హోటల్ ఐశ్వర్యలో తమకంటే రెండే నిముషాలు ముందుగా రూమ్ తీసుకున్నవాడే నిన్న నా పెళ్ళి చూపుల కొచ్చిన రాజేష్. అతగాడు ఇంట కొచ్చి మర్యాదలు స్వీకరించి, పెట్టిందంతా మింగి, చివరకు "మీ అమ్మాయి ఒక పతిత. నిన్న పరాయి మగాడితో హోటల్‌లో కులకడం చూశాను" అని బాంబ్ పేల్చాడు.

ఇష్టం లేని వాడు పెళ్ళి చూపులకు రావడం ఎందుకు? రభస చేయడం ఎందుకు? రాస్కెల్ రోగ్ శాడిస్ట్" కన్నీరు మున్నీరైంది కమలిని.

"మై డియర్ జోలీ సారీ.. కమలినీ.." అంటూ ఆమె ప్రక్కనే కూర్చుని కన్నీళ్ళు తుడిచి అనునయంగా భుజం తట్టాడు విక్రమ్. అతని చొరవకు ఆశ్చర్యపోయినా అభ్యంతరం చెప్పలేదు కమలిని. "వాడిని తిట్టకండి. ఎందుకంటే ప్రతి మనసులోనూ, ప్రతి మనిషిలోనూ ఒక రోగ్, ఒక రాస్కెల్, ఒక శాడిస్ట్ ఉంటాడు" మృదువుగా అన్నాడు విక్రమ్.


తన బాధ అతనికి చెప్పుకున్నాక మనసు తేలికపడింది కాబోలు "మీ లోనూ ఒక రోగ్ ఉన్నాడా?" చిలిపిగా అడిగింది.

సోఫా నుంచి లేచి ఆమె ఎదుట నిటారుగా నిల్చొని "యస్ మేడమ్. నా లోనూ ఒక రోగ్ ఉన్నాడు. మొన్న రాత్రి మీరు మంచం మీద ఆదమరిచి లేడికూనలాగ పడుకున్నప్పుడు ఆ రోగ్ ఏమిచేశాడో తెలుసా?" అని కాసేపాగి ఉత్కంఠ పెంచి -

"మీ మంచం వద్దకు రాకుండానే మిమ్మల్ని



# హనుమంతుడు సాక్షి




ఎవరు చేసిన ఖర్మ వారనుభవించాలి. దీనికి దాఖలా ఈ క్రింది విషయం. సుప్రీమ్ కోర్టు విధించిన శిక్ష ఐదు సంవత్సరాలు కానీ, జైల్లో వున్నది పదకొడు సంవత్సరాలు. ఇది ఖర్మ కాకపోతే ఏమిటి?

అదొక గ్రామం అందులో హనుమంతుడి గుడి. జెండా ఉత్సవం జరుగుతోంది గుడి ఎదుట. భక్తులు రాత్రంతా నాట్యం చేశారు. డప్పులు వాయించారు. ఇది వారి ఆచారం. నాట్యం చేసేటప్పుడు ఖుమాన్‌సింగ్ చేతిలోని కర్ర నాన్‌లా అనే వ్యక్తి ముఖానికి తగిలింది. చిన్న కొట్లాట. రాయల అనే వ్యక్తి కొట్లాటను సర్దుబాటు చేశాడు. అందరూ ప్రసాదం ఆరగించి యింటి ముఖం పట్టారు. తిరిగి వెళ్ళేటప్పుడు నాన్‌లాతో గొడవ పడ్డారు వారు. ఇదేంటి మళ్ళీ తగాదా, ఆపండి అంటూ రాయల, యితరులు అభ్యంతరం తెలుపుతుండగా గుంపులోని బైరసింగ్ అనే వ్యక్తి తలపై కొట్టాడు. మిగతావారు రాయలను చుట్టుముట్టి కర్రతోను, రాళ్ళతోను కొట్టారు. రాయల శరీరాన్ని కాళ్ళతో తొక్కారు. పాపం రాయల చనిపోయాడు.

ఇక కథ మామూలే. పోలీసు విచారణ ఛార్జిషీటు, కేసు విచారణ జరిగాయి. ముద్దాయిలకు జీవిత ఖైదు విధించింది విచారణ కోర్టు. మీ అప్పీలు అంగీకరించం జీవిత ఖైదు అనుభవించండి అన్నది మధ్యప్రదేశ్ హైకోర్టు. ఇక తప్పదు కదా ఆ ఏడుగురు శిక్షితులు సుప్రీమ్ కోర్టుకు వెళ్ళటం జరిగింది. ఆ కోర్టులో వీరి లాయరు, ప్రభుత్వ లాయరు ఢీ. వాదోప వాదాలు.

ఇది హత్య కాదు. ఉద్దేశపూర్వకంగా జరిగిన మరణం కాదు. మహా అయితే ఈ నేరం సె.326 లేక సె.324 జెపిసి కిందకు వస్తుంది. (ఆయుధంతో తీవ్ర గాయం లేక గాయం చేయుట అనేవి) సె.302 జెపిసి (హత్యకు శిక్ష విధించే సెక్షను) కిందకు ఈ నేరం రాదు. ఈ రకంగా నడిచింది శిక్షితుల లాయరు వాదన. కాదు ఈ నేరం హత్య అనేది ప్రభుత్వ లాయరు వాదన.

సుప్రీమ్ కోర్టు యిద్దరు లాయర్ల వాదన విని తీర్పు ఇచ్చింది.

సె.300 జెపిసి లోని మూడవ క్లాజును పరిశీలించింది. వివరించింది. 1958 మరియు 1966లో సుప్రీమ్ కోర్టు యిచ్చిన తీర్పులను చదివింది. శిక్షితులకు చంపాలనే ఉద్దేశం లేకపోవచ్చు. కానీ వారి చేతలవల్ల రాయలకు మరణం సంభవిస్తుంది అని శిక్షితులకు తెలుసు. ఈ రకమైన నేరం జెపిసి లోని 304 పార్ట్ 2 కిందకు వస్తుంది.

మా తీర్పు ఏమంటే, హైకోర్టు ఖాయపర్చిన జీవిత ఖైదును రద్దు చేస్తున్నాము. శిక్షను ఐదు సంవత్సరాల కఠిన కారాగార శిక్షగా మారుస్తున్నాం. ఏడుగురిలో నలుగురు పదకొండు సంవత్సరాల నుండి జైల్లో వున్నారు. వారిని విడుదల చేయాలి. మిగిలినవారు బెయిలుపై వున్నారు. వారి బెయిలు రద్దు చేస్తున్నాం. వీరు జైల్లో వున్న కాలం పోను మిగిలిన కాలం ఐదు సంవత్సరాలు జైల్లో గడపాలి.

సుప్రీమ్ కోర్టు విధించింది ఐదు సంవత్సరాలు జైలు. కానీ కొందరు పదకొండు సంవత్సరాలు జైల్లో వున్నారు. అంటే ఆరు సంవత్సరాలు అదనంగా. దీన్ని ఖర్మ అంటారా, నుదిటి రాత అంటారా, జీవిత ఖైదు నుండి బయట పడటం అదృష్టమంటారా? ఏది ఏమైనా తన సన్నిధిలో జరిగిన చర్యకు హనుమంతుడే సాక్షిగా వుండి ఆ విధమైన శిక్షను ప్రసాదించాడు. ❋

---

తాకకుండానే మీ అందాన్ని కళ్ళారా చూస్తూ ఊహాలోకంలో మీతో ఎన్నెన్నో పాటలు పాడించాడు. అంతేనా ఇంకా ఏదేదో చేయించాడు" కొంటెగా చూస్తూ అన్నాడు. అందంగా సిగ్గుపడిందామె.

"మన ఎదుటి గదిలో ఉండిన రాజేష్‌లోని రాస్కెల్ కూడా మనం నిజంగానే ఏదేదో చేసుకున్నామని ఊహించి ఉంటాడు. మనసులోని రాస్కెల్‌ని అదుపు చేసుకునేవాడే జంటిల్మన్. వాడు కాదు. అంతే తేడా" అని ఆగి "మీలో ఒక రాస్కెల్ లేదా?" కొంటెగా అడిగాడు విక్రమ్.

కమలిని ముఖం అరుణిమ దాల్చింది. కళ్ళు మెరిశాయి. పెదవులు కంపించాయి. "అవును. నాలోనూ ఒక రాస్కెల్ ఉంది. అది రాత్రంతా ఆడింది పాడింది" అంది తియ్యగా.

"ఆ ఆటపాటలు నాతోనే కదూ?" రెండు చేతులతోనూ ఆమె ముఖాన్ని పైకెత్తి ఉత్సాహంగా అడిగాడు. ఆమె ఫక్కున నవ్వేసి ముఖం దాచుకుంది.

తనలో విజృంభించిన రాస్కెల్‌ని అదుపులో పెట్టుకోడానికి కాస్త దూరంగా జరిగి "చెప్పండి ఏ పని మీద వచ్చారు?" మెత్తగా అడిగాడు.

"వాడు మా యింటికొచ్చి నా పరువు తీశాడు. బంధుమిత్రులే కాదు అమ్మా నాన్నా కూడా నన్ను నమ్మడం లేదు. తిట్టారు. శాపనార్థాలు పెట్టారు. కొట్టలేదుగాని అంతపనీ చేశారు. చదువు మానేసి ఇంట్లో కూర్చోమంటున్నారు. నాకీ జన్మలో పెళ్ళి కాదని వాళ్ళ నమ్మకం. నాకూ అలాగే అనిపిస్తోంది" ఆమె గొంతు జీరబోయింది. కళ్ళ నుండి భారంగా జారుతున్న కన్నీటిని తుడుచుకునే ప్రయత్నం చేయకుండానే –

"విపత్కర పరిస్థితుల్ని సానుకూలం చేసుకోవాలనీ, స్థిరచిత్తంతో ఎదుర్కోవాలనీ మీరు చెప్పారుగాని నాకేమీ తోచక మీ సలహా కోసం వచ్చా" అంది.

కాసేపు ఆలోచించాడు విక్రమ్.

"మా కాలేజీలో రాజా అని లెక్చరర్ ఉన్నాడు. నా ఎత్తు, నా ఛాయ ఉంటాయి. నాలాగే మంచివాడు. సమర్థుడు. అందగాడు. అతనికి నేనెంత చెబితే అంత. పెళ్ళి చూపులకు అతనిని ఒప్పిస్తాను. మీ పెద్దల్ని కలిసి ముహూర్తం నిర్ణయించడానికి పెళ్ళిళ్ళ పేరయ్యని రేపే మీ ఇంటికి పంపిస్తాను" అన్నాడు గంభీరంగా.

ఘోరమైన వెన్నుపోటు తిన్నట్టు విలవిలలాడిపోయింది కమలిని. హృదయంలో ఏదో తీవ్ర ఆశాభంగం, బాధ. కన్నీళ్ళు నిండిన కళ్ళతో అతనివైపొకసారి చూసి భారంగా బయటకు నడిచింది. ఆ క్షణంలో అతడొక రాస్కెల్‌లాగ కనిపించాడామెకు.

పెళ్ళి చూపులకు పెద్దలతో రాజా వచ్చాడు. రెండు వైపుల పెద్దలూ హాలులో కూర్చుని మాట్లాడుకుంటున్నారు. ఆ హాలుని ఆనుకొని వున్న గదిలో అలంకరించుకుంటున్న కమలినికి ఆ మాటలు వినిపిస్తూనే ఉన్నాయి. మధ్య మధ్య ఒక యువ కంఠస్వరం, రాజా కాబోలు.

యువ కంఠం అంటోంది "నిన్ననే మాకొక శ్రేయోభిలాషి నుంచి ఉత్తరం వచ్చింది. మీ అమ్మాయి ఎవరితోనో హోటల్ గదిలో..."

ఆ మాట చెవిన పడగానే వేసుకుంటున్న నెక్లెస్ విరిసికొట్టి "ఎవడ్రా వాగుతోంది? యూ రాస్కెల్ యూ రోగ్ యూ.." గర్జిస్తూ భద్రకాళిలాగ హాలులోకి వచ్చిన కమిలిని భయంకరాకారం చూసి గుండెలు ఝల్లుమనగా అందరూ దిగ్గున లేచి నిల్చున్నారు.

"అలా అన్నది నేనే మేడమ్.. యువర్ లవింగ్ రాస్కెల్" ఫుల్ సూట్‌లో హుందాగా నిలబడి నవ్వుతూ అంటున్న అతనిని చూడగానే విభ్రమ సంభ్రమ ఆశ్చర్యానందాలతో బాటు లజ్జ కూడా గుప్పెడు గుండెను ఉక్కిరి బిక్కిరి చేయగా తుర్రుమని తన గదిలోకి పారిపోయింది కమలిని.

అలా అన్నది ఎవరో కాదు, విక్రమ్ ఉరఫ్ రాజా విక్రమ్. ❋